**Singers:** SPB. Charan, Kalpana **Music Director:** Mani Sharma

---

చెప్పాలనుంది చిన్న మాటైనా..ఆగనంది దాగనంది లోలోనా

ఇన్నాళ్ళనుండి ఉన్న మాటైనా..ఇప్పుడేగా చెప్పమంది ప్రేమైనా

పెదవే కదిలించుకో..మనసే వినిపించుకో.. పరదా తొలగించు కొంతైనా..

సరెలే అనిపించుకో..త్వరగా చెయ్యందుకో నీకోసం వేచి చూస్తున్నా..

చెప్పాలనుంది చిన్న మాటైనా..ఆగనంది దాగనంది లోలోనా

ఇన్నాళ్ళనుండి ఉన్న మాటైనా..ఇప్పుడేగా చెప్పమంది ప్రేమైనా

గుండెలయలో..ఓ ఓ ధీంతధిరనా ఎన్ని కథలో..ప్రేమవలనా..

హాయి అలలో..ఓ ఓ ఊయలవనా రేయినదిలో.. జాబిలవనా..

నీ ప్రేమలోనే మేలుకుంటున్నా మేఘాలపైనే తేలిపోతున్నా

నాకు తెలియని నన్ను కనుగొని నవ్వుకుంటున్నా

చెప్పాలనుంది చిన్న మాటైనా..ఆగనంది దాగనంది లోలోనా

వెంటనడిచే ఓ ఓ నీడననుకో జంటనడిపే .. జాడననుకో

పూలు పరిచే  ఓ ఓ దారిననుకో నిన్ను కలిసే .. బంధమనుకో

నా ప్రేమలోకం నువ్వే అంటున్నా నీతో ప్రయాణం ఇష్టమేనన్నా

ప్రేమ తెలిపిన రామచిలుకను హత్తుకోమన్నా || చెప్పాలనుంది ||

www.telugulyrics.org



Contributed By: Narayana Swamy